పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

తొర్రూరు, జూలై 26 : రాష్ట్రంలోని పేదల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 51మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.11లక్షల81వేల500 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు హమ్యానాయక్, రాపాక సత్యనారాయణ, పట్టణ, మండల అధ్యక్షులు సోమా రాజశేఖర్, సుంచు సంతోష్, రవీందర్‌రెడ్డి, సురేశ్‌నాయక్, గిరగాని కుమారస్వామి, ముద్దసాని సురేశ్, నల్ల శ్రీరామ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాలకు చెందిన గ్రామ మహిళా అధ్యక్షులతో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝూన్సీరెడ్డితో కలిసి ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందన్నారు.

రైతుకు ఏదీ 'భరోసా'..?

- **రైతు భరోసా, బీమా దరఖాస్తు చేసుకునేందుకు తప్పని తిప్పలు**
- **అందుబాటులో అధికారులు లేక అవస్థలు**

పెద్దవంగర, జూలై 26 : రాష్ట్ర ప్రభుత్వం రైతు బీమా, రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాటు చేసినా రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఆయా గ్రామాలను కలుపుతూ క్లస్టర్లు ఏర్పాటు చేసి రైతు వేదికల్లో దరఖాస్తులు స్వీకరించాలని ఏఈవోలకు బాధ్యత అప్పగించింది. వడ్డకొత్తపల్లి క్లస్టర్ పెద్దవంగర మండల కేంద్రంలో, చిట్యాల క్లస్టర్ చిట్యాల గ్రామంలో, అవుతాపురం క్లస్టర్ అవతాపురంలో రైతు వేదికలను ఏర్పాటు చేసింది. కాగా, ఏఈవోలు రాక పోవడం, వచ్చినా సమయపాలన పాటించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నాని రైతులు వాపోతున్నారు. దీంతో మండల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాల వారీగా వెళ్లి ఏఈవోలు దరఖాస్తులను స్వీకరించేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో దరఖాస్తులు చేసుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులు స్పందించి దరఖాస్తు నమోదును త్వరగా పూర్తి చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేదు

బానోత్ సోమని, రెడ్డికుంట తండా, రైతు

మాది రెడ్డికుంట తండా జీపీ. నాభార్య పేరు పై పట్టా పాస్ పుస్తకం వచ్చింది. రైతు బీమా, రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని చిట్యాల క్లస్టర్‌లోని రైతు వేదికకు చాలా సార్లు తిరిగినా. అక్కడ ఎవరూ లేరు. ఏఈవోకు ఫోన్ చేసినా ఫలితం లేదు.

మహిళ అదృశ్యం

మహబూబాబాద్ రూరల్, జూలై 26 : ఓ మహిళ అదృశ్యమైన ఘటన పట్టణ శివారులో చోటు చేసుకుంది. టౌన్ ఎస్సై విజయ్ తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని కంబాలపల్లికి చెందిన రాచకొండ రాము నెల్లికుదురుకు చెందిన నాగవెల్లి నందినితో గత ఆరు నెలల క్రితం వివాహమైంది. వివాహమైన తరువాత ఒక నెల ఉండి పుట్టింకి వెళ్లింది. మళ్లీ ఐదు రోజుల క్రితం ఇంటికి వచ్చి గురువారం పనిమీద మానుకోటకు వెళ్లింది. ఫోన్ చేస్తే బస్టాండ్ వద్ద ఉన్నానని కుటుంబ సభ్యులకు తెలిపిందని, వారు అక్కడి వెళ్లి చూస్తే కనిపించలేదని ఎస్సై తెలిపారు. ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని, బంధువుల వద్ద సైతం ఆరా తీసినా ఆచూకీ తెలియలేదన్నారు. భర్త రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **సయ్యద్ మహమూదాబేగం @ బీబీ**, W/o : సయ్యద్ పాష, వయస్సు : 29 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఊట్ల మట్టెవాడ, గూడూరు మండలం, వరంగల్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : గ్రామ పంచాయితి మహబూబాబాద్, మండలం, మండల పరిషత్తు మహబూబాబాద్, జిల్లా, జిల్లా పరిషత్తు మరియు జిల్లా రిజిష్టారు వరంగల్, సబ్ రిజిష్టారు మహబూబాద్ వారి పరిధిలో గల గుమ్ముడూరు గ్రామములోని సర్వే నెం. 11 మింజుమలే, ఖాళీ స్థలము విస్తీర్ణం. 425 చ॥గ॥లు, సమము 355.35 చ॥మీ॥లు, సదరు స్థలములో ఏలాంటి నిర్మాణములు లేవు, ఏ వార్డు బ్లాకునకు సంబంధించినది కాదు, **డాక్యుమెంట్ నెం. 5684/2010** గల ఆస్తికి హద్దులు : **తూర్పు:** 30 ఫీట్ల వెడల్పు రోడ్డు, **పడమర :** వై.వీరయ్య స్థలము, **ఉత్తరం** : పి.వెంకన్న స్థలం, **దక్షిణం :** 30 ఫీట్ల వెడల్పు రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి

అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, the under signed **KATTEKOLA SREEVIDYA**, (New Name) previously called **NAGAVARAPU RAJITHA** (Old Name), and Residing of H.No. 2-12-294/1, Road No. 13, Vijaya Ganapthi Colony, Kakatiya University, Hanumakonda Mandal, HANUMAKONDA District, Pin Code: 506009, T.S., Solemnly declare.

WANTED

★Wanted PRO's for MBBS in Abroad Education. Please Contact Phone No. 8121554649.

NTW-314856

DOCUMENTS MISSING

★My name is **CHIDARA SHIVA GANESH GUPTA, S/o. MUKTEESHWAR GUPTA,** I lost my original registered documents No. **627/1984 of SRO Sangareddy** while traveling from Pochammaidan to Mattewada, If anyone shows up, please provide. H.No. 5-57, Mattewada, Warangal.

NTW-17175

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...

9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

అధికారులు అంకితభావంతో పనిచేయాలి

- **కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**
- **కొత్తగూడ, గంగారం మండలాల అధికారులతో సమీక్ష**

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

కొత్తగూడ, జూలై 26 : అధికారులు అంకితభావంతో పనిచేయాలని మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని రైతువేదికలో కొత్తగూడ, గంగారం మండలాలకు సంబంధించిన, సీజనల్ వ్యాధులు, అభివృద్ధి పనులు, స్త్రీ శిశు సంక్షేమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో టీబీ, న్యూట్రిషన్, ఎన్‌సీడీ, ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించాలన్నారు. సబ్ సెంటర్స్, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వారీగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయిలో యాక్షన్ ప్లాన్ ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. ప్రతి 15రోజులకోకసారి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు పెండింగ్ పనులు ఉంటే వెంటవెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని వసతి, గృహాలు, సీజనల్ వ్యాధుల అరికట్టడం, శానిటేషన్, వాటర్ ట్యాంక్స్ శుభ్రత, క్లోరినేషన్, గ్రామాల్లో క్లీనింగ్ పనులను నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మండలాల పరిధిలో శ్యామ్, మామ్ కేసులను నార్మల్ స్థాయికి తీసుకురావడానికి వారి తల్లిదండ్రులను ఒప్పించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను, పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 260మంది బాలికలు చదువుకుంటున్న ఈ ఉన్నత పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటగది, మరుగుదొడ్లు, మెడికల్ రూమ్, భోజనగది, తరగతి గదులను తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. పీహెచ్‌సీలో వివిధ విభాగాలను తనిఖీ చేశారు. నార్మల్ డెవలరీ అయిన కొత్తగూడ మండలం పోలవరం గ్రామానికి చెందిన మహేశ్వరీతో మాట్లాడారు. సబ్‌సెంటర్లలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సక్రమంగా విధులు నిర్వర్తిస్తే గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. కొత్తగూడ, గంగారం మండలాలకు సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్ ఒకటే ఉందని మరోకటి మంజూరు చేయాలని స్థానికులు కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సాల్ టోప్పా, జడ్పీ సీఈవో నర్మద, వైద్యాధికారిణి కళావతి బాయి, డీపీవో హరిప్రసాద్, డిడబ్ల్యూవో వరలక్ష్మి, కొత్తగూడ మండల ప్రత్యేకాధికారి సురేష్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్రప్రసాద్, మెడికల్ ఆఫీసర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నర్సింహులపేట, జూలై 26 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, మురుగునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీఎల్‌పీవో పుల్లారావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఫ్రైడే డ్రైడే సందర్భంగా వీధులు పరిశీలించారు. టైర్లు, డబ్బాలో నిలిచిన వర్షపు నీటిని తొలగించారు. నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. సీజనల్ వ్యాధులబారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో యాకయ్య, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం ప్రసన్న, ఆశ వర్కర్లు, సిబ్బంది ఉన్నారు.

రోడ్డుపై బురదలో నాటు వేసి నిరసన తెలుపుతున్న స్థానిక ప్రజలు

సీసీ రోడ్డు వేయాలని నాట్లు వేసి నిరసన

తొర్రూరు, జూలై 26 : తొర్రూరు మున్సిపాలిటీలోని 9వ వార్డు గోశాల ముందు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు శుక్రవారం బురదమయంగా ఉన్న రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని అనేకసార్లు మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్‌కు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. నిరసనలో స్థానికులు డాక్టర్ సోమశేఖర్, గూడెల్లి ప్రేమలత, మోటం శివ, మోటం లక్ష్మి, దండే అరుణ, ప్రవీణరాణి, జీలకర పూలమ్మ, లింగమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులతో క్లీనింగ్‌పై ఎంఈవో విచారణ

బయ్యారం, జూలై 26 : మండలంలోని గంధంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో బాత్ రూంలు క్లినింగ్ చేయిస్తున్న ఉదంతంపై ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం ఎంఈవో పూల్ చంద్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని ఎంఈవో తెలిపారు. విద్యార్థులతో పనులు చేయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

డోర్నకల్, జూలై 26 : ఉయ్యాల వాడ గ్రామ సమీపంలో ఉన్న మున్నేరు వాగు పక్కన రైతు నున్న మల్లికార్జున్ వరి పొలం వద్ద విద్యుత్ స్తంభం కిందకి ఒరిగింది. దీంతో వరి పొలంలో విద్యుత్ తీగలు కిందకి వేలాడుతున్నాయి. రైతు జీతగాడు భద్రూకు గురువారం విద్యుత్ ప్రమాదం తప్పింది. ప్రమాదం జరుగకముందే విద్యుత్ అధికారులు మరమత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

తొర్రూరు, జూలై 26 : టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ ఏగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొండ నాగమల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఈ మల్లయ్య, ఓ చైతన్య, కోశాధికారిగా పీ యాకేందర్, ప్రధాన కార్యదర్శి ఎండీ రఫీ, కార్యదర్శులుగా జీ వనజ, సీహెచ్‌శంకర్, టీ రాయలు, పర్వీన్ బేగం, డీ శైలజలను ఎన్నుకున్నట్లు మురళీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో మండలశాఖ పూర్వ ప్రధాన కార్యదర్శి యాకూబ్, ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ రంజిత్‌కుమార్, బంధు యాకయ్య, సీనియర్ నాయకులు బంధు నారాయణ పాల్గొన్నారు.

28న రాయల చంద్రశేఖర్ సంతాపసభ

ఇనుగుర్తి, జూలై 26 : సీపీఐఎంఎల్ మాస్‌లైన్ కేంద్ర నాయకుడు రాయల చంద్రశేఖర్ సంతాపసభ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ డివిజనల్ నాయకులు కందాల రంగయ్య విడుదల చేశారు. ఈ నెల 28న ఖమ్మంలో జరిగే సంతాపసభకు ప్రజలు తరలిరావాలని కోరారు. కందుల శ్రీశైలం, కందాల యాకయ్య, ఓరుగంటి రామస్వామి, రాజాలు, రాములు పాల్గొన్నారు.

తాటిచెట్టు నుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

బయ్యారం జూలై 26 : ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుంచి పడి గీతకార్మికుడికి గాయాలైన ఘటన కొత్తపేటలో శుక్రవారం చోటుచేసుకుంది. కొత్తపేట గ్రామానికి చెందిన చిర్ర సాంబయ్య రోజు వారీ మాదిరిగానే తాటి చెట్టు ఎక్కేందుకు వెళ్లాడు. చెట్టు ఎక్కతున్న క్రమంలో మోకు జారటంతో కింద పడ్డాడు. సాంబయ్య కాలు విరగడంతో గమనించిన స్థానికులు మహబుబాబాద్ ఆసుపత్రికి తరలించారు.

వర్షానికి కూలిన ఇల్లు

తప్పిన పెను ప్రమాదం

కొత్తగూడ, జూలై 26 : గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పోలారం గ్రామానికి చెందిన మహమ్మద్ గౌసయి-రషీద్ దంపతులకు చెందిన ఇంటి మట్టిగోడలు నాని శుక్రవారం తెల్లవారుజామున కూలిపోయాయి. ఆ సమయంలో ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలని పలువురు కోరారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- **ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం**
- **బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి**

సమావేశంలో మాట్లాడుతున్న పరుపాటి వెంకట్‌రెడ్డి

నెల్లికుదురు, జూలై 26 : ఎన్నికల హామీలో భాగంగా ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికీ రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక విశ్రాంతి భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే రుణమాఫీ చేస్తున్నారని, అప్పుడు చెప్పిదేంటి..? ఇప్పుడు చేసేదేంటని విమర్శించారు. ఎకరాకు రూ.10వేలు ఇస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్‌రెడ్డి జూలై మాసం ముగుస్తున్నప్పటికీ ఉన్న రూ.5వేల రైతుబంధు కూడా వేయడంలేదన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తప్ప మరే హామీ కూడా వందశాతం అమలు చేయడంలేదన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేయాలని లేని పక్షంలో బీఆర్ఎస్ రైతుపక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్, రైతుబంధ సమితి మండల మాజీ కో-ఆర్డినేటర్ కాసం వెంకశ్వర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బానోత్ బీముడు, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బత్తిని అనిల్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ రహిమాన్, నాయకులు పులి రామచంద్రు, హెచ్ అశ్విన్, వెంకన్న పాల్గొన్నారు.

వీర జవాన్లను ఎప్పటికీ మరువలేం

- ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ • అమరులకు ఘన నివాళి

మహబూబాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ సైనికులు

మహబూబాబాద్ రూరల్/తొర్రూరు/చిన్నగూడూరు , జూలై 26 : దేశ రక్షణ కోసం వీర మరణం పొందిన జవాన్లు మనకు ఎప్పటికీ గుర్తుంటారని పలువురు కొనియాడారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని సోల్జర్స్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ కుటిల యత్నాన్ని నాటి ప్రధాని వాజపేయి ఆపరేషన్ విజయ్ పేరుతో చావు దెబ్బతీయించారన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి కార్గిల్ దివస్ ప్రతీకగా నిలిచిందని అన్నారు. మాజీ సైనికుడు రాజు, మాజీ సైనికులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్గిల్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అమర జవాన్లకు నివాళులర్పించారు. బీజేపీ రూరల్, అర్బన్ అధ్యక్షులు కస్తూరి పూలేందర్, అలిసేరి రవిబాబు, బీజేపీ నాయకులు కొండ యాకన్న, గుండా సురేశ్, సురేశ్‌నాయక్, జలగం రవీందర్, కందగట్ల సోమశేఖర్, చలువాది సత్యనారాయణ, ప్రదీప్, రాజేశ్, రాజు, శ్రీకాంత్. సాయి పాల్గొన్నారు. బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్ ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ నిర్వహించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీ నాయకులు పల్లె కుమార్, రచ్చ కుమార్, పైండ్ల రాజేశ్, బొచ్చు సురేశ్, గడల శేఖర్, మంగళపల్లి యాకయ్య, ఆర్.రాజ్‌కుమార్, గట్టు రాంబాబు, గట్ల భరత్, జలగం రవి, గంగదారి సిద్ధు, విష్ణువర్ధన్‌చారి, నడిగడ్డ సందీప్, నూకల నవీన్, చలపతిరాజ్, విజయ్‌కుమార్, సంతోష్, శివసాయి, శ్రీనాథ్, శివ, భాస్కరాచారి, ముఖేశ్, పెండ్యాల గణేశ్, సుమన్, శ్రీనివాస్‌చారి, జగదీశ్, రామ్మూర్తి, తేజస్ పాల్గొన్నారు. దేశరక్షణ కోసం ప్రాణాలు వదిలిన అమర సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో కార్గిల్ ట్రస్టు చైర్మన్ గాదె రాంబాబు ఆధ్వర్యంలో అమర జవాన్లకు నివాళులర్పించారు. కార్యక్రమానికి ధర్మారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాగా, కార్గిల్ దివస్‌ను పురస్కరించుని పాఠశాలల్లో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన స్టేయింట్ ఆగస్టీన్, మాంటిస్సోరి, గ్లోబల్‌కేరళ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా బాధ్యులు వైవి రావు, హిందుభారతి, భూక్యా సంగీత, నాయకులు లింగ్యానాయక్, శ్రీను, అనిల్, భాస్కర్, సుధాకర్, గంగాధర్ ఉన్నారు.

తొర్రూరులో కాగడాల ర్యాలీ నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు

ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన బడ్జెట్

- **ఆరు గ్యారెంటీల చుట్టే తిరిగిన పద్దు**
- **ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీసిన ప్రభుత్వం**
- **విద్యా రంగానికి తిలోదకాలు**
- **రాష్ట్ర బడ్జెట్‌పై పలువురి ఆగ్రహం**

తొర్రూరు/కొత్తగూడ, జూలై 26 : కేంద్ర రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లు ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన చందంగా ఉన్నదని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం తొర్రూరు, కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించిన రాయల చంద్రశేఖర్ సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్టుగా రంగాల వారీ కేటాయింపులు చేయలేదని అన్నారు. ఆరు గ్యారంటీల చుట్టూ రాష్ట్ర వార్షిక బడ్జెట్ తిరిగిందని, శాశ్వత ప్రాతిపాదికన ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెంచే దిశగా ఈ బడ్జెట్‌లో లేకపోవడం ప్రజా ద్రోహమేనని అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. ఈ నెల 16న అకాల మరణం చెందిన పార్టీ కేంద్ర నాయకులు రాయల చంద్రశేఖర్ సంతాప సభను 28న ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నామని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. బడ్జెట్‌లో గొల్ల కురుమలను విస్మరించిందని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. తొర్రూరులో డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శి సెగ్గం యాకయ్య, లక్ష్మయ్య, యాకయ్య, వెంకన్న, రాములు, రవి, సంతోష్, మధు, సాయిలు పాల్గొన్నారు. కొత్తగూడలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లకంటి సూర్య, మండల నాయకులు గంగాల పాపయ్య, చిత్తారి పాపయ్య, ముద్రబోయిన కొమ్మాలు, మాజీ ఎంపీటీసీ ఎర్రక్క, భద్రక్క, రాజు, సిద్ధార్థ, అప్పారావు, రామచంద్ర, శ్రీరాములు, వెంకన్న పాల్గొన్నారు.

విద్యా రంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదు..

నెల్లికుదురు : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత విమర్శించారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఆలేరు జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం భోజన విరామ సమయంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ రూ.2,91, 159కోట్లలో 7.31శాతం నిధులు విద్యా రంగానికి దక్కాయన్నారు. నిధుల కేటాయింపు పెంచకపోవడంతో విద్యను ప్రైవేటు రంగానికి వదిలేసే కుట్రగా భావించాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని, ఇప్పుడు అన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో జయప్రకాశ్, హరీశ్, నర్సయ్య, స్రవంతి, మహేశ్, సునీత పాల్గొన్నారు.

విద్యారంగానికికి తక్కువ నిధులు

మహబూబాబాద్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యా రంగానికి అతి తక్కువ నిధులను కేటాయించిందని పీడీఎస్ కార్యదర్శి దేవేందర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గారడీ హామీలను ప్రకటించి అధికారంలోకి రాగానే ప్రజలను మోసం చేస్తుందన్నారు. సిద్ధు, ప్రకాశ్, దినేశ్, మహేందర్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

నర్సింహులపేట : మోస పూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు చిలువేరు కరుణాకర్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత నియోజవర్గానికి రూ.1400కోట్లను కేటాయించి మిగిలిన నియోజవర్గాలకు అన్యాయం చేశారన్నారు. మాజీ జడ్పీటీసీ సంగీత, వెంకట్‌రెడ్డి, సంజయ్, సత్యానారాయణరెడ్డి, యాకయ్య, సతీశ్, వాసు, ఆంజనేయులు, కుమారస్వామి ఉన్నారు.

30 శాతం నిధులు కేటాయించాలి

కురవి : విద్యా రంగానికి 30శాతం ని ధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. శుక్రవారం కురవి మండల కేంద్రంలోని ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్, మధు, సింహాద్రి, సూర్యప్రకాశ్, జ్యోతి బసు, రాకేశ్, రాజేశ్ పాల్గొన్నారు. కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి బడ్జెట్‌లో ఒక్క హామీకి కూడా నిధులు కేటాయించకుండా గిరిజనులను మోసం చేసిందని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్‌నాయక్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన విరుచుకుపడ్డారు.

నెల్లికుదురు : మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత

తొర్రూరు : రాయల చంద్రశేఖర్ సంతాప సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వీరన్న, నాయకులు

బ్లూకోల్ట్స్ సేవలతో న్యాయం చేయాలి

వీసీలో డీజీపీ జితేందర్

మహబూబాబాద్ రూరల్, జూలై 26 : బ్లూకోల్ట్స్, పెట్రోకార్స్ సేవలు ప్రజలకు త్వరితగతిన న్యాయం చేసే విధంగా ఉండాలని డీజీపీ డాక్టర్ జితేందర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్‌లో ఎస్పీలతో డయల్ 100 సర్వీస్ గురించి, ఆన్లైన్ ద్వారా ప్రజలకు చేరే వివిధ సమాచారాలను, పెట్రో కార్స్, బ్లూకోల్ట్స్ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు నిరంతరం సేవలు అందించాలని సూచించారు. సైబర్ నేరాలపై జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ చెన్నయ్య, ఐటీ కోర్ అధికారులు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

కూలిన చెట్టును తొలగించిన పోలీసులు

నెల్లికుదురు, జూలై 26 : గాలి దుమారంతో ప్రధాన రహదారిపై కూలిన చెట్టును పోలీసులు తొలగించి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. నెల్లికుదురు-తొర్రూరు ప్రధాన రహదారిపై గాలి దుమారానికి పెద్ద చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడింది. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన పోలీసులు వెంటనే ఆ చెట్టును రోడ్డుపై నుంచి తొలగించి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో ఏఎస్సై యాకయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మధ్య గొడవ

డోర్నకల్, జూలై 26 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రకటించిన సందర్భంగా బడ్జెట్‌లో ఎస్టీ, ఎస్సీలకు ప్రాధాన్యం ఇచ్చిందని శుక్రవారం డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో గాంధీసెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు కాంగ్రెస్ నాయకుల మధ్య గొడవ జరిగింది. కాంగ్రెస్ నాయకులు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

శ్రీనివాస్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

డోర్నకల్, జూలై 26 : తోడేళ్ళగూడెం గ్రామానికి చెందిన ఎస్సీ యువకుడిపై అదే గ్రామానికి చెందిన అగ్ర కులస్తుడు టీ శ్రీనివాస్ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కుల పేరుతో దూషిస్తూ, దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఎల్ విజయ్‌కాంత్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్‌పై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రజాసంఘాలను కలుపుకుని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీఎస్పీ జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ ఐతం ఉపేందర్, మండల నాయకులు కొండ్రు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

మహబూబాబాద్ రూరల్, జూలై 26 : వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా మూడు సెలవులు ఉంటాయని మార్కెట్ సెక్రటరీ షంశీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 27న శనివారం వారాంతపు సెలవు, 28న ఆదివారం సాదారణ సెలవు, 29న సోమవారం బోనాల పండుగ సందర్భంగా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. తిరిగి 30న మంగళవారం మార్కెట్ ఉంటుందని పేర్కొన్నారు.

'కుక్కల బెడద నుంచి కాపాడాలి'

మహబూబాబాద్ రూరల్, జూలై 26 : పట్టణంలోని వీధి కుక్కల దాడి నుంచి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం పార్టీ టౌన్ కార్యదర్శి సీతారాంనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్‌కు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని పలు కాలనీల్లో వీధి కుక్కలు ప్రజలపై దాడులు చేసి గాయపరిచాయన్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడద లేకుండా చేయాలన్నారు. శ్రీను, నాగన్న, వెంకన్న, శ్యామ్ పాల్గొన్నారు.

వృక్ష శాస్త్రంలో బయ్యారం వాసికి పీహెచ్‌డీ పట్టా

బయ్యారం, జూలై 26 : వృక్షశాస్త్రంలో బయ్యారం మండల కేంద్రానికి చెందిన ఉమ్మగాని ప్రమోద్‌కుమార్ పీహెచ్‌డీ పట్టా పొందాడు. వృక్షశాస్త్రంలో ఫిటోకెమికల్ అనాలసిస్, ఫార్మకోలాజికల్ ఎవల్యూషన్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్‌పై చేసిన రిసెర్చ్‌కిగాను బీయూ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందాడు. ప్రజాప్రతినిధులు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ్మగాని అరుణ్‌కుమార్ అభినందించారు.

ప్రతి పాఠశాలలో ప్రాజెక్ట్‌ను తయారు చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 26 : జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాల నుంచి తప్పని సరిగా ప్రాజెక్ట్‌ను తయారు చేయాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డీఈవో రామారావు అధ్యక్షతన ఈ సంవత్సర ఇన్‌స్పైర్ ప్రోగ్రాంపై హెచ్ఎం, ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా తయారు చేసి అందించాలని, జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యే విధంగా జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సమీక్షలో అప్పారావు, సదయ్య, నరేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత

కేసముద్రం , జూలై 26 : మండల కేంద్రంలోని అంబేద్కర్‌సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను పోలీస్‌శాఖ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పూడ్చివేశారు. ఎస్పీ రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు పోలీస్‌శాఖ, లయన్స్‌క్లబ్ సంయుక్తంగా రోడ్డుపై పడిన గుంతలను మట్టి పోసి పూడ్చి వేశారు. ప్రజల సౌకర్యార్థం రోడ్లు పూడ్చడానికి పోలీస్‌శాఖకు సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులను సీఐ సరవయ్య, ఎస్సై మురళీధర్‌రాజ్ అభినందించారు. ఏఎస్సై కృష్ణమూర్తి, సుధాకర్, డాక్టర్ చంద్రశేఖర్, చందా గోపి, ఊకంటి యాకూబ్‌రెడ్డి, యర్రం శ్రీరాములు, లక్కాకుల సత్యానారాయణ, చింతా కరుణాకర్, పరాంకుశం శ్రీహరి, శ్రీనివాస్ ఉన్నారు.

ఆగస్టు 5 రైతుబీమా నమోదుకు తుది గడువు

నెల్లికుదురు, జూలై 26 : రైతు బీమా నమోదుకు ఆగస్టు 5తో గడువు ముగియనున్నదని, అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023 ఆగస్టు నుంచి 2024 జూలై వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో 937మంది రైతులకు ఆన్‌లైన్లో కొత్తపాస్ పుస్తకాలు వచ్చాయన్నారు. అందులో ఇంకా 260మంది రైతులు తమ సమాచారాన్ని రైతుబీమాలో పొందుపర్చుకోలేదన్నారు. వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. నామినీల మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే జూలై 30లోపు ఏఈవోలను సంప్రదించాలని కోరారు.

ఔషధ మొక్కలతో బహుళ ప్రయోజనాలు

చిన్నగూడూరు జూలై26ః(మరిపెడ) : ఔషధ మొక్కలతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని హెచ్ఎం అనంతరాములు అన్నారు. మరిపెడ పాఠశాలలో శుక్రవారం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కార్యక్రమంలో భాగంగా తమలపాకు, తులసి, ఉసిరి గోరింటా, అలోవేరా తదితర మొక్కలు నాటి అనంతరం మొక్కలు పెంచే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ నగేశ్, సీజీఆర్ జిల్లా బాధ్యులు శంకర్, రాజకుమారి, ఉపాధ్యాయులు జనార్ధనాచారి, ప్రకాశ్, స్వప్న, శౌరి, విద్యార్థులు పాల్గొన్నారు.

పాముకాటుకు గురైన రైతులు

దంతాలపల్లి, జూలై 26 : మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు పాముకాటుకు గురైన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. దంతాలపల్లి ప్రభుత్వ దవాఖాన పరిధిలో గల తూర్పుతండాకు చెందిన బానోత్ మల్సూర్, గున్నెపల్లి గ్రామానికి చెందిన మిడతపల్లి ప్రమీల, నర్సింహులపేట మండలం పడమటిగూడెం గ్రామానికి చెందిన అవినేని పద్మలు పాముకాటుకు గురి కాగా స్థానిక పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అందించారు.